# ప్రకంపనం



కుప్పిలి పద్మ

**ఆకాశంలో విమానం మండుతూ దూసుకుపోతోంది.**

**మంటలు... మంటలు... భళ్ళుమన్న మంటలు.**

**మై గాడ్...**

**హా మైగాడ్... అల్లల్లాడుతోన్న ప్రయాణికులు.**

**భుజంపై బిగుసుకుంటున్న చేతివేళ్ళు.**

**తలతిప్పి చూద్దామన్నా తల కదలట్లేదు.**

**'కిటికీలు మూసెయ్యండి' ప్రకటన.**

**'ఎక్స్‌క్యూజ్‌మి మేడమ్' అంటూ ఎయిర్‌హోస్టెస్ షట్టర్ మూసేసింది.**

కానీ నా కళ్ళల్లోంచి ఆ మంటలు చెదిరిపోలేదు. మా విమానానికి ఏటవాలుగా కిందగా సాగిపోయి భళ్ళుమన్న మంటలు... వొక్కరు కూడా బతికి వుండే అవకాశం వుందా... సూపర్ సానిక్... జెట్... జింబో...

'భయపడకండి... వాతావరణం బాగుంది... స్మూత్‌గా సాగుతోంది. అన్నీ బాగున్నాయి' మృదువుగా పైలెట్ స్వరం.

వెనకనుంచి ఎవ్వరో గట్టిగా ప్రార్థిస్తున్నారు. కాస్త బి.పి. పెరిగిన వాళ్ళ కోసం ఎయిర్‌హోస్టెస్ డాక్టర్ ఎవరైనా వున్నారేమోనని వెతుకుతోంది. గుండెల్లో నొప్పి... కడుపులో తిప్పుతోంది.

నా భుజంపై చేయి అలానే బిగుసుకొని వుంది. తలతిప్పి చూసా.

బిగుసుకుపోయిన శరీరం.

సందేహం... అనుమానం... బటన్ ప్రెస్ చేసా...

ఎయిర్‌హోస్టెస్ వచ్చింది.

'మై గాడ్'... అంటూ శరీరాన్ని కదిపింది.

కుప్పకూలింది.

ట్రాజెడి... యాక్సిడెంట్ పాథటిక్... అభిప్రాయాల వెల్లువ.

ఇట్స్ వెరీ నేచురల్... వీళ్ళందరికి నేచురల్ అనిపించడం లేదా?!

తీవ్రత సోకదా...

చాలా దూరం ప్రయాణించాలి. బాధాకరమైన యీ మొత్తం నుంచి బయటికి రావాలి.

'ఎక్స్‌క్యూజ్‌మి మేడమ్. మీ సీట్ మార్చుకుంటారా' ఎయిర్‌హోస్టెస్ అడుగుతోంది.

పక్కకి చూసా. సీట్ ఖాళీ.

సీట్ మార్చుకుంటే ఏమవుతుంది. మనసునే మార్చుకోవాలి వీలైతే- నిర్మానుష్యమైన యీ మనసుని.

'థాంక్‌యూ... యిక్కడే కూర్చుంటా' చెప్పాను.

యీసారి నా యిండియా ట్రిప్ అంతా ఎదురుచూడనివే నిండిపోయాయి. న్యూయార్క్‌లో ఫ్లయిట్ ఎక్కినప్పట్నుంచి ఎప్పుడెప్పుడు యిండియా చేరుతానా అని ఎదురు చూపు. అమ్మా వాళ్ళని ఎంత త్వరగా చూస్తానా?

ఇ- మెయిల్ చాట్ వున్నప్పటికీ వాళ్ళని చూడాలనే ఆత్రం ఎప్పుడూ వెంటాడుతూనే వుంటుంది.

విమానం లాండ్ అవ్వటంతోనే తలుపు దగ్గరికి వచ్చేసా- మర్యాద కాదని తెల్సి నా.

బ్యాగేజీ దగ్గరికి వెళ్ళకుండా లాంజ్ దగ్గరికి వచ్చాను. ఎవ్వరూ కనిపించలేదు. వో నిముషం తర్వాత డ్రైవర్ కనిపించాడు.

'మమ్మీ వాళ్ళు...'

'రాలేదమ్మా'

'బాగున్నారా'

'ఆం'

'అంతా'

'ఆం'

ఎందుకు రాలేదు- అని వెంకయ్యని అడగలేక బ్యాగేజీ తీసుకొని బొకేలతో సాటి ప్రయాణికుల ఆప్తుల కోలాహలాన్ని దాటుకొని వస్తుంటే నిజంగానే అంతా బాగున్నారా? ఎందుకు రాలేదు. ఎప్పుడూ యిలా రాకుండా లేరే! ఎన్ని మీటింగ్స్ వున్నా ఎంత పని వొత్తిడిలోనైనా డాడీ వచ్చేవారు. మమ్మీ అసలెప్పుడూ రాకుండా వుండదు. ఏమైందో-

కారు ఎక్కాను.

'కొత్త ఫ్లైవోవర్ యిదేనా'

'చాల ఫ్లైవోవర్లు వచ్చాయమ్మా. ఇలా రోడ్డు వేస్తునే అలా తిరిగి తారు వేస్తున్నారమ్మా'

'వూహు'

కారు దిగి యింట్లోకి వెళుతుంటే మాలి పలకరించాడు. హాల్లోకి అడుగుపెడుతుంటే 'హా బేబీ' మమ్మీ ఎదురొచ్చింది. వెనకే పూజగదిలోంచి డాడి కనుబొమల మధ్య కుంకుమతో.

వో హగ్. వో ముద్దు.

'అచల్ ఎప్పుడొస్తున్నారు'

'వచ్చేవారం'

'రా బ్రేక్‌ఫాస్ట్ చేద్దాం'

'ఏంటీ రోజు'

'ఇడ్లీ... దోశ... ఉప్మా...'

'వ్వా... రా... రా...'

నీలమ్మ వంట భలే చేస్తుంది. చిట్టి చిట్కాలన్నీ అమ్మ నీలమ్మకి నేర్పించింది. మా చిన్నప్పుడు అమ్మ వంట చేసేది. రానురాను అమ్మ అజమాయిషీలో వంట జరుగుతుండేది. ఇంటికి ఎవరు ఏ వేళప్పుడు వచ్చినా రెండుమూడు రకాలతో వడ్డించేది అమ్మ.

టేబిల్‌పై పద్ధతిగా సర్దున్నాయన్నీ. వాటి రంగు రూపం మాత్రం హోటల్‌వి.

'హోటల్‌విలా వున్నాయి'

'హా. హోటల్ నుంచే. రోజూ బ్రేక్‌ఫాస్ట్ మినర్వా నుంచి. లంచ్ విజయవాడ వాళ్ళ హోటల్ నుంచి కానీ భీమవరం వాళ్ళ నుంచి కానీ రప్పిస్తున్నాం. డిన్నర్ గుంటూరు వాళ్ళదో, నెల్లూరు వాళ్ళదో. అన్నింటి నుంచి హోమ్ డెలివరీ వుంది. అప్పుడప్పుడు క్లబ్స్‌కి వెళ్ళటం. ఎప్పుడైనా యింట్లో వండుతున్నాం' అమ్మ చెపుతోంది.

అమ్మానాన్నలతో రెండ్రోజులు గడిపేసరికి లోపం నాలోనా వాళ్ళలోనా... యింకేదైనా వుందా అనిపించింది. ఏదో మిస్సింగ్.

అమ్మ ఏడుకో... తొమ్మిదికో నిద్ర లేస్తుంది. టి.వి., ఫోన్, బ్యూటిపార్లర్ అమ్మాయో, మసాజ్ అమ్మాయో, వస్తారు. గోల్డ్ ఫేషియల్- ప్లాటినమ్ ఫేషియల్- మసాజ్ స్టీమ్‌బాత్... అలసట గ్లాసుతో ఫ్రూట్ జ్యూస్... తిరిగి టి.వి.



పద్మ

'పార్లర్‌కి వెళ్ళటం మానేసావా'

'ఆం. యింటికి వచ్చి చేస్తున్నారుగా'

'ఫిజా ఆర్డర్ చేసా. రాత్రికి ఫిష్ తింటావా'

'ఆం'

'నెల్లూరి వాళ్ళదా... భీమవరందా'

'ఏదీ వద్దు. యింట్లోనే చేద్దాం'

'ఇంట్లోనా'

'వూం'

'ఎందుకు'

'బోర్ కొడుతోంది. జస్ట్ ఫర్ ఛేంజ్'

'బోర్ కొడితే షాపింగ్‌కి వెళదాం'

'నో షాపింగ్. వంట చేద్దాం' వంటింట్లోకి వెళుతూ 'కావాల్సిన సామాను తెప్పించు' అన్నా.

డాడీ రోజూ పూజ చేయటం. పేపర్ చదవటం. కాసేపు టివి. నిద్ర. తిరిగి టివి. డాడీ ఆఫీసుకి వెళ్ళటం చూడ లేదు.

'ఏంటీ డాడీ ఆఫీసుకి వెళ్ళటం లేదు'

'ఏ ఆఫీసుకి వెళతారు? ఫ్యాక్టరీలన్నీ అమ్మేసాం కదా'

'ఇప్పుడు డాడీకి ఏం పనిలేదా'

'శుభ్రంగా వున్నారు. ఏ టెన్షన్స్ లేవు. మంచి రేట్ వచ్చింది' మమ్మీ చెపుతోంది.

ఫ్యాక్టరీలని అమ్మటం తెలుసు. కాని యిలా ఏ పనిలేకుండా వున్నారనే తలంపే రాలేదు. కొత్త వ్యాపారం మొదలు పెట్టొచ్చు కదా!

'డాడీ డిన్నర్‌కి రండి...' వేడివేడి అన్నం ప్లేట్‌లో వడ్డిస్తూ పిలిచా.

'పులుసు భలే వుంది...'

'కాకరకాయలో వుప్పు తక్కువైంది...'

'నే చేయలేదు, మమ్మీ చేసింది'

'మజ్జిగపులుసులో తాలింపు అదిరింది...'

'నేనే వేసా...'

డైనింగ్ టేబిల్ దగ్గర రుచిరుచిగా ఘుమఘుమలాడే మాటలు. పరిహాసాలు.

తిరిగి వుదయం డైనింగ్ టేబిల్ దగ్గర నిశ్శబ్దం. హోటల్ తిండి... నో కామెంట్స్.

సాయంత్రం డాడీని తీసుకొని డ్రైవ్‌కి వెళ్ళాను.

'ఫ్యాక్టరీ ఎందుకు అమ్మేసారు డాడీ'

'మంచి రేట్ వచ్చింది'

'అసలు అమ్మాలనే ఆలోచన ఎందుకు వచ్చింది. దగ్గరుండి కట్టించారు. మీకు చాలిష్టం కదా'

'మరో మార్గం లేదు. చాలా ఫ్యాక్టరీలని వాళ్ళు కొనేసి సరుకు రేట్ తగ్గించేసారు. ఆ రేట్‌కి మనం యివ్వలేం. ప్రొడక్షన్ కాస్టే ఆ రేట్ కంటే ఎక్కువ వుంటుంది. మార్కెట్‌లో నిలబడటం కష్టం. అమ్మేస్తే అంతోయింతో లాభం. మొత్తం ఫ్యాక్టరీలు వాళ్ళ చేతికొచ్చాకా రేట్ బాగా పెంచేసారు. లేని కొరతని క్రియేట్ చేయటం. బాగా లాభాలు వాళ్ళకి'

'వాళ్ళని రానివ్వకూడదు'

'వస్తే ఏమయింది. వాళ్ళు రావాలని మేం అంతా కోరుకున్నాం. బాగా డబ్బులిచ్చే కొన్నారు ఫ్యాక్టరీలని'

'యూ ఆర్ నాట్ మిస్సింగ్ ఎనిథింగ్ డాడీ'

'మిస్సింగ్?!...' ఆయన నవ్వారు వెలితిగా.

'మీకేం పని లేదు. బోర్ కొట్టటం లేదూ? ఆ మిషన్స్ - ప్రొడక్షన్- వర్కర్స్ వెల్ఫేర్ మీటింగ్స్ - ఫైనాన్షియల్ యిన్‌స్టిట్యూషన్స్... ఎప్పుడూ బిజిబిజీగా లైవ్‌లీగా వుండేవారు కదా. ఏ పనీ లేకపోవటం బోర్‌గా లేదూ' కారు మేడ్చేల్ రోడ్డులో ధాబాలని దాటి ముందుకు వెళ్ళే సరికి కాస్త ట్రాఫిక్ తగ్గి

అమ్మ యథాప్రకారం ఛానల్స్ మారుస్తూనే వుంది. చప్పున వో చోట ఆపింది.

జనం... పోలీసులు... రాళ్ళు... తుపాకీ గుళ్ళు... లైవ్‌లో ప్రాణం తీయటం... పోగొట్టుకోవటం... గగుర్పాటు.

నోట్లో టీ గొంతు దిగటం మర్చిపోయింది.

స్పీడ్ పెంచడానికి వీలుగా అనిపించింది.

ఏసీ ఆపి కారు అద్దాలు దించాను. డాడీ తనవైపు అద్దం దించుతూ... 'మంచి గాలి...' అని ఆగి 'పిచ్చి బోర్‌గా వుంది. వ్యాక్యూమ్. ఎక్కువ అవ్వగానే మెడిటేషన్ చేసి మైండ్‌ని కంట్రోల్ పెట్టడానికి ప్రయత్నిస్తున్నా'- చప్పున చెప్పేసి నిశ్శబ్దమైపోయారు.

'ఏదైనా బిజినెస్ మొదలుపెట్టొచ్చుగా'

'ఇక్కడా? అంత పెద్ద ఫ్యాక్టరీని నడిపి యిప్పుడు చిన్నచిన్నవి ఏం మొదలుపెడతాం. అంతా నవ్వుకోరూ'

'సాఫ్ట్‌వేర్'

డాడీ మాట్లాడలేదు.

'అక్కడికి రండి. ఏదైనా మొదలు పెట్టొచ్చు'

'అదే ఆలోచిస్తున్నా. కానీ మీ అమ్మకి అక్కడికి పూర్తిగా షిఫ్ట్ అవ్వటం యిష్టం లేదు. ఇక్కడ సర్కిల్‌ని మిస్ చేసుకోదంట. ప్రపంచంలో ఎక్కడైనా వ్యాపారం చేసుకోవచ్చనే అవకాశం వుంటే బాగుండని క్లబ్స్‌లో ఎన్నోసార్లు మేం అనుకునే వాళ్ళం. రావాలని గట్టిగా కోరుకున్నాం. దారులు పూర్తిగా వోపెన్ చేసినట్టే వుంది. కానీ యీ యిరుకేంటో అర్థం కావటం లేదు' డాడీ స్వరంలో నిస్సహాయత. అసహనం.

'అచల్ రేపు వస్తున్నారు కదా. అతని బిజినెస్ ఎలా వుంది' అడిగారు.

ఆ రాత్రి నిద్రపట్టలేదు. డాడీలోని స్తబ్ధత మనసుని మెలిపెడుతోంది. నిర్లిప్తమైన డాడీ చూపులు. నిలకడ లేని మమ్మీ చూపులు. బెంగగా అనిపించింది. గదిలోంచి బయటికి వచ్చాను. అమ్మ టివీ చూస్తోంది. అమ్మ వొడిలో తలపెట్టుకొని పడుకున్నా. అమ్మ చేతివేళ్ళు నా తలని నిమురుతాయని చూసా. వూహూఁ. రిమోట్‌ని వదలటం లేదు.

ఎయిర్‌పోర్ట్‌కి వెళ్ళి అచల్‌ని తీసుకొచ్చా. ఇంటికి వస్తూనే డాడీతో సిలికాన్ వ్యాలి పెట్టుబడి, లాభం, నష్టం- యిలాంటి మాటల్లో పడిపోయాడు. మధ్యాహ్నం టీ తాగుతూ అంతా హాల్లో కూర్చున్నాం.

అమ్మ యథాప్రకారం ఛానల్స్ మారుస్తూనే వుంది. చప్పున వో చోట ఆపింది.

జనం... పోలీసులు... రాళ్ళు... తుపాకీ గుళ్ళు... లైవ్‌లో ప్రాణం తీయటం... పోగొట్టుకోవటం...

గగుర్పాటు.

నోట్లో టీ గొంతు దిగటం మర్చిపోయింది.

మమ్మీ డాడీ ఆచల్ అతని అమ్మానాన్నా ఆ విషయాన్నేం పట్టించుకోవడం లేదు. వొక్క క్షణం అలా చూసి తిరిగి కబుర్లు. ఛానల్ చేంజ్.

'మై గాడ్... వాట్స్ దిస్...' మాటలు బయటికే వచ్చేసాయి.

అచల్ కొద్దిగా చూపులు తిప్పి 'ఇట్స్ వెరి కామన్' అన్నాడు.

'ఏది'

'నువ్వు తప్పా. అన్నీ కామనే. నువ్వెందుకలా అన్నింటికీ గిలగిలలాడతావ్' నవ్వుతున్నాడు అచల్.

ఆ రాత్రి...

అచల్ నా మెడపై జుట్టుని పక్కకి మెల్లగా తీస్తూ ముద్దుపెట్టుకున్నాడు. అచల్‌కి ఆ ముద్దుని నేర్పింది నేనే. ఆ జలదరింపు నాకెంతో యిష్టం. ఆ మత్తులో అలా నిద్రలోకి జారుకోవటం ఆ మగత ఎంత మోహమో... కానీ యిప్పుడెందుకో భయం వేసింది. కళ్ళ ముందు ప్రాణాలు పోగొట్టుకుంటున్న వాళ్ళని చూసి 'ఇట్స్ వెరీ కామన్' అని నమ్ముతున్న అతని స్పర్శకి నా శరీరం వెచ్చదనాన్ని సంతరించుకోవటం లేదు.

'ఫైర్ తగ్గింది నీలో. పెళ్ళయిన కొద్దికాలానికే మీలో ఫైర్ తగ్గిపోతుందేం. మాకు అలా కాదు. అందుకేనేమో మేం వేరేవేరే శారీరక సంబంధాల్లోకి త్వరగా వెళ్ళిపోతామేమో' అన్నాడు.

సిగరెట్టు వెలిగించి నాలుగైదు ఫఫ్స్ తీసి వదుల్తూ-

'మేబీ యిట్స్ ఆల్సో వెరి కామన్' అన్నాడు.

నవ్వు పగిలింది.

'గోవా వెళదామా' అడిగాడు.

'ఎందుకు'

'నాలుగు రోజులు ఖాళీ దొరికింది. ఫ్రెండ్స్ అంతా ఫ్యామిలీస్‌తో వెళదాం అనుకుంటున్నాం'

'నానమ్మ యింటికి వెళదామా'

'ఆ వూరా బోర్. దుమ్ము. వద్దులే'

'బోరా.... నానమ్మ తాతగారు పెద్ద నాన్న పిన్నమ్మలు. పోదాం' అన్నా.

'ముసిలివాళ్ళ దగ్గరికి వెళతాననంటావేంటి. రాను. వెళితే వెళ్ళు. నే గోవా వెళతా' అన్నాడు.

'సరే'

గోదారి పాయల నడుమ నుంచి కారు సాగిపోతోంది. పచ్చని చేల గాలులు. కొబ్బరి తోటల నడుమ నాలుగు అడుగు లేస్తే మండువ లోగిలి.

'బొత్తిగా కనిపించటమే లేదు మీ

## ఆదివారాల్లోనూ పనిచేస్తున్న అమీషా!



సన్నీడియోల్ ప్రొడక్షన్‌లో నిర్మిస్తున్న 'దేవా' చిత్రంలో నటించడానికి అమీషా పటేల్ అంగీకరించడంతో బాలీవుడ్‌లో పుకార్లు షికారు చేస్తున్నాయి. డియోల్ కుటుంబం అమీషాకు లిఫ్ట్ ఇస్తోందని గుసగుసలు పోతున్నారు. అన్నదమ్ములిద్దరికీ అమీషాతో మంచి సంబంధాలు ఉండడం వల్లనే ఇది సాధ్యమైందని అనుకుంటున్నారు. కాని ఆ మాటల్లో ససేమిరా నిజం లేదంటోంది అమీషా. తన తండ్రి రజనీపటేల్, ధర్మేంద్ర ఎప్పట్నించో మంచిమిత్రులని, అంతేగాక కహోనా ప్యార్ హై కన్నా ముందే డియోల్ చిత్రం కోసం తన సంతకాలు చేసినట్టుగా ఆమె చెబుతోంది. తనకు అవకాశాలు రావడానికి తన ప్రతిభా సామర్థ్యాలే కారణమని, దక్షిణాది నుంచి కూడా ఆఫర్లు వస్తున్నాయని అంది. ఆదివారం కూడా సెలవు తీసుకోకుండా పని చేస్తున్నానని, వృత్తి పట్ల ఉన్న అంకితభావమే తన ఎదుగుదలకు తోడ్పడుతుందని అమీషా అంటోంది. మరి ఇలాంటి అంకితభావం ఇతర తారలకు లేదా? అని ప్రశ్నించేవారు లేకపోలేదు!

అమ్మానాన్నా. మీ ఆయనెలా వున్నాడు. స్నానం చేయి. పై బర్తా కింద బర్తా. ఏమైనా విశేషమా. నీ వుద్యోగం ఎలా వుంది'- నాన్నమ్మ వేడివేడి కాఫీ అందించి ప్రశ్నలే ప్రశ్నలు.

'ఉద్యోగం చేస్తున్నావంట కదా' నాన్నమ్మ అడిగింది.

'వూఁ'

'పనసపొట్టు కూర తింటావా'

'అదేంటి నాన్నమ్మా నాకు చాలిష్టం కదా'

'యిష్టం పోవచ్చు కదా. ఏళ్ళ తరబడి వుంటున్న యిళ్ళపైన సాగుచేస్తున్న భూమిపైన ముసలోళ్ళకే మమకారం పోయింది. వాళ్ళ ప్రలోభాలకి లొంగిపోతున్నారు. యింక మీరెంత? యీ రుచులెంత' నిష్ఠూరంగా నాన్నమ్మ అంది.

'ఏమయింది నాన్నమ్మా'

'కొబ్బరిబొండాలు దించేవాళ్ళొచ్చారు'- పాలేరు చెప్పాడు.

నాన్నమ్మ బయటికి వెళ్ళి వాళ్ళకి పని పురమాయించింది. తోటలోంచి వచ్చిన కూరగాయలని చూసి ఎవరెవరికి ఏం పంచాలో చెప్పింది. నాన్నమ్మ కాలుపై కాలేసుకుని కూర్చున్నా పనులు జరిగిపోతాయి. నెయ్యి మరగబెట్టటం నుంచి అన్నింటిని దగ్గరుండి చేయటమో చేయించటమో ఆమెకి అలవాటు. ఇంట్లోవాళ్ళ అవసరాలన్నింటికీ అటెండ్ అవుతుంది. ఆ కూరగాయల తోటలు, కొబ్బరి తోటలు పూలతోటలు పాడిపై మొత్తం అజమాయిషీ ఆవిడదే. ఉదయం ఐదు గంటలకి నిద్ర లేచిన ఆవిడ రాత్రి పడుకునే వరకు గిర్రున తిరుగుతూ పనులని చేస్తునే వుంటుంది. కష్టం సుఖం చెప్పుకోడానికి వచ్చే ఆడవాళ్ళు, మగవాళ్ళు...

నాన్నమ్మ ఎప్పుడూ యింత నిష్ఠూరంగా మాట్లాడటం నే వినలేదు.

సాయంకాలం తోటవైపు వెళ్ళాను. సాయంకాలపు నీరెండకి విచ్చుకుంటున్న బీరపూల పచ్చదనం. కనుచూపు మేరంతా ఆకుపచ్చ నీలిమ. అంచులా కొండలు. మిరప నారుని ఎప్పుడు పోయాలో చెపుతోంది.

'బోల్డన్ని జాజిపూలు పూసాయి. మాల కడదాం, కోద్దామా' అడిగింది నాన్నమ్మ.

పూలు తీసుకొని యిద్దరం వస్తుంటే 'నీ తలకట్‌ని ఏమంటారు' అడిగింది.

'మష్‌రూం కట్'

'మష్‌రూం కట్... బాగుంది పేరు. మీకు పనికి మనుషులు దొరకరంట కదా. పనంతా ఎవరు చేస్తారు' అడిగింది.

'ఇద్దరం కలిసి చేసుకుంటాం' అన్నాను.

'నీకక్కడ బాగుంటుందా'

'బాగుంటుంది'

'అక్కడ ప్రేమలుండవు. ఎవరిని ఎవరు పట్టించుకుంటారూ'

'ఎక్కడైనా ప్రేమ వుంటుంది. కన్సర్న్ వుంటుంది. వాటి కోసం తపనపడే మనసుండాలి. కానీ యిక్కడ సాటి మనుషులపై ప్రేమ... కన్సర్న్ తగ్గటం లేదా. అచల్ నాకు కాస్త తలనొప్పి వస్తే గిలగిలలాడతాడు. అటువంటి అచల్ కళ్ళముందు ప్రాణాలు పోగొట్టుకుంటున్న వ్యక్తి పట్ల మామూలుగా వుంటాడు. పైగా కామన్ అనుకుంటాడు. అచల్లో ప్రేమించే మనసు వుందనాలా లేదనాలా?

నా ఆస్తిని జాగ్రత్తగా పెంచి పోషించటం. నా కిష్టమని పాలకోవాని అక్కడికి ఎవరొస్తే వాళ్ళతో పంపించటం. ఎలా వున్నావని తరచూ ఫోనో మెయిలో ఛాటో చేసి కనుక్కునే మమ్మీడాడీ, నేనొస్తుంటే ఎయిర్‌పోర్ట్‌కి రాలేదు. అంతమాత్రాన నా పట్ల వాళ్ళకి యిష్టం లేదనుకోలేను కదా. ఆ సమయంలో ఎందుకు రాలేదనే బాధ వుంటుంది. కానీ వొక్కో సంఘటన జరిగిపోతుంటే అన్నిటిలోని లోతు తగ్గిందనిపిస్తుంది' అన్నాను.



**'ఇన్నాళ్ళు మీ అమ్మకి విమెన్స్ లిబ్ గాలేదో సోకిందనుకునే వాడిని. ఇప్పుడు ఏకంగా ఫెమినిజం వొంటబట్టింది. పొలంలో తన వాటా తనకి యివ్వకపోతే కోర్టుకి పోతుందట' నిదానంగా నవ్వుతూ చెప్పారు**

'మీ అమ్మానాన్న విషయం చెప్పకు. వద్దంటుంటే వినకుండా ఫ్యాక్టరీ పెట్టారు. వ్యవసాయం వద్దనుకున్నారు. చదువుకున్న పిల్లలు వాళ్ళిష్టం అనుకున్నాం. ఆ ఫ్యాక్టరీని ఎంచక్కా నడిపేవాడు. చెప్పాపెట్టకుండా వో రోజు అమ్మేసాడు. పేపర్లో చూసేవరకు తెలియనే లేదు. పని లేదు. వాళ్ళిద్దరూ ఎంత సోమరిగా తయ్యారయ్యారంటే వండుకోవటం కూడా మానేసారు. ఇప్పుడు మీ తాతయ్యగారేమో బంగారంలాంటి పొలాన్ని అమ్మేస్తానని పేచి. పైగా మిగిలిన రైతుల్ని అమ్మేయటానికి వొప్పించారు. ఆ! డబ్బు వస్తుంది అంటారే తప్పా నేలకి మనం దూరం అవుతామన్న జ్ఞానమే లేదు. నేనైతే చెప్పేసాను- గోళ్ళు గిల్లుకుంటూ బతకలేను. పొలంలో నా వాటా నాకు యిచ్చేయమన్నాను. ఇన్నాళ్ళ నుంచి పెంచి పోషించిన నేల యిది. అసలు వొక్క రోజు యిటురాకుండా వుండలేను' నాన్నమ్మ చెపుతోంది వింటుంటే కాళ్ళపై రోకలిబండ పాకుతోన్న అనీజీ.

పొలం అంతా... తాతయ్య, పెద్దనాన్న, డాడీ, చిన్నాన్న పేర్లమీదే వుంది. తన పేరున యింత పొలం కావాలని నాన్నమ్మ ఎప్పుడూ అడగలేదు. ఇప్పుడామె తన వాటాని అడుగుతోంది. వాళ్ళ కింద పనిచేయటానికి కానీ, పని లేకుండా వుండటానికి కానీ సిద్ధంగా లేదు.

ఆమె తాతయ్యకి పిచ్చిదానిలా కనిపించొచ్చు. కానీ నాన్నమ్మ ఎంత గొడవకైనా సిద్ధంగానే వున్నట్టు కనిపిస్తోంది.

నాన్నమ్మ భుజాల చుట్టూ చేతులేసి 'గోరింటాకు పెట్టవా' అడిగాను.

గోవా నుంచి అచల్ వచ్చేసరికి పండిన గోరింట చేతులతో అమ్మా వాళ్ళ యింట్లో అటూయిటూ తిరుగుతున్నాను.

నన్ను చూసి 'టికెట్స్ కన్‌ఫర్మ్ అయ్యాయా' అని అడిగాడు.

'అయ్యాయి'

'చిన్న మార్పు. నే లండన్ వెళ్దామనుకుంటున్నా. చిన్న పనుంది. నువ్వూ వస్తావా? డెరెక్టుగా వెళ్ళిపోతావా' అడిగాడు నా చేతుల్ని ముద్దుపెట్టుకుంటూ.

'లీవ్ సమస్య. డైరెక్టుగా వెళ్ళిపోతా' ట్రావెల్ ఏజెంట్‌కి ఫోన్ చేసి చెప్పాను.

రెండురోజుల్లో ప్రయాణమనగా భూకంపం వచ్చినట్టు ధడ్‌ధడ్‌లాడుతూ తాతయ్య. వెనక నిదానంగా నాన్నమ్మ.

'ఇన్నాళ్ళు మీ అమ్మకి విమెన్స్ లిబ్ గాలేదో సోకిందనుకునే వాడిని. ఇప్పుడు ఏకంగా ఫెమినిజం వొంటబట్టింది. పొలంలో తన వాటా తనకి యివ్వకపోతే కోర్టుకి పోతుందట' నిదానంగా నవ్వుతూ చెప్పారు.

మమ్మీ డాడీకి కాసేపటికి ఆవిడ గట్టిగా తీసుకున్న నిర్ణయం అని అర్థమయింది.

'ఎందుకమ్మా నీకా గోలంతా. ఎంచక్కా కొన్నాళ్ళు ప్రపంచమంతా తిరిగిరా. శర్మిష్ఠ యింటికి వెళ్ళు. ఏరా నాన్నమ్మకి డిస్నీలాండ్ వెంకటేశ్వరా టెంపుల్ చూపిస్తావా' అడిగారు నన్ను.

నే వాళ్ళందరినీ చూస్తున్నా.

'అక్కడికి వెళితే రావాలనిపించదు. వెళ్ళిందత్తయ్యా శర్మిష్ఠ యిల్లు భలే వుంటుంది. అచల్ ఆఫీసు బిల్డింగ్ చూస్తే కళ్ళు తిరుగుతాయి' మమ్మీ చెపుతోంది.

'నాకేం వద్దు. పొలం కావాలి' నాన్నమ్మ కచ్చితంగా చెప్పేసింది.

'పోనీ నాది తీసుకోమ్మా' డాడీ అన్నారు.

'అదెలా వీలవుతుందిరా. వాళ్ళకి ఆ మొత్తం కావాలి. నీదేమో మధ్యలో వుంది. అయినా నీకూ మతిపోయిందా. ఆవిడకి పొలం ఎందుకంట' తాతయ్య అడ్డు తగిలారు.

ఆ వ్యవహారం తెగేట్టు లేదు.

ఏం తేలకుండానే మేం ప్రయాణానికి సిద్ధమయ్యాం.

ఎయిర్‌పోర్టుకి అంతా వచ్చారు.

'శర్మిష్ఠ నీకు తెలిసిన లాయర్ ఎవరైనా వుంటే చెప్పమ్మా' నాన్నమ్మ అడిగింది.

వో కాగితంపై పేరు, టెలిఫోన్ నెంబర్ వేసిచ్చి 'నా క్లాస్‌మేట్. వాళ్ళ నాన్నగారూ లాయరే. అక్కడికి వెళ్ళాక నేనూ మెయిల్ చేస్తా తనకి. నీకేమైనా కావలిస్తే ఆమెకి చెప్పు, నాకు మెయిల్ చేస్తుంది'- ఇలా చెప్పి నాన్నమ్మ షేక్‌హ్యాండ్ కోసం చేయి చాచాను.

నాన్నమ్మ పెట్టిన గోరింటాకు మెరుస్తోంది. ఆ మెరుపు చూస్తూనే ఫ్లయిట్ ఎక్కాను.

'ఎక్స్‌క్యూజ్‌మి మేడమ్. సీట్ బెల్ట్' తలెత్తి చూసా. ఎయిర్‌హోస్టెస్.

'లాండింగ్ ఎనౌన్స్ చేసారు' అందామె.

ఇక్కడేమో యీ ఆకాశంలో మంటలు.

పైలట్ భరోసా యిచ్చినట్టుగానే సేఫ్ లాండింగ్.

ఇంటికి చేరుకొని వారం అవుతోంది. అచల్ యింకా లండన్‌లో తిరుగుతూ మధ్యలో వోసారి కాల్ చేసి 'నీకోసం తులిప్స్ తెస్తున్నా' అన్నాడు.

న్యూస్ చూస్తున్నా.

ఆకాశంలో మంటలు విరజిమ్మిన ఆ కోవకి చెందిన విమానాలన్నింటినీ నిలిపివేస్తున్నట్టు వార్త. వివరాలు. టెలిఫోన్ మోగింది.

మమ్మీ.

'మీ నాన్నమ్మ కేస్ వేస్తానన్నారు కదా. తాతయ్యగారికి ఆవిడని వొప్పించలేక కోపం వచ్చేసింది. ఇద్దరూ బాగా అరచుకున్నారు. వాళ్ళిద్దరి మధ్య యిలాంటి గేప్‌ని ఎప్పుడూ చూడలేదు' మమ్మీ దిగులుగా చెప్పుకుపోతోంది.

టీవీలో ఆ విమానాలపై సంభాషణ నడుస్తూనే వుంది.

మనుషుల మధ్య రగిలే మంటలకి కారణమైన వాటిని ఎవరు ఆపుతారు? నిషేధిస్తారు?

మనసంతా నిర్మానుష్యంగా వుంది...